510) వరాళి

ప॥ వెదకనేటికి నేయి వెన్న చేత బట్టుకొని। మొదల గలిగితేనే ముందారా గలుగుట॥

చ॥ తనపూర్వభావము తలచి మరవకుంటే। పనివడి తనపుణ్యఫల మబ్బుట।
మనవార్తి నానాటిమాయ చూపెట్టకుండితే। జనించితనకు విజ్ఞానసిద్ధి యగుట॥

చ॥ పుట్టినయప్పటితనభోగము దలచుకొంటే। కొట్టగొాన తనకోర్కి కొనసాగుట।
నట్టనడిమిజగమునటన దెలుసుకొంటే। గుట్టుతోడిగురుబోధగురుతు చేచిక్కుట॥

చ॥ జీవకళ నంటినట్టిచిక్కు విదిలించుకొంటే। దేవుడు తనచే జిక్కి తిరమౌట।
శ్రీవేంకటేశు డీతని జేరి శరణంటేను। ఆవలనీవల దాను అన్నిటా గెలుచుట॥